మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 112 | కర్నూలు | శనివారం 17 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## అంతర్జాతీయ యోగా డే

### నెలరోజుల పాటు యోగా మంతి
### మే 21నుంచి జూన్ 21 వరకు కార్యక్రమాలు
### జూన్ 21న యోగడేకు ప్రధాని రాక
### అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు



అమరావతి,మే16((శ్రీచక్ర) ): రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశర చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు- వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రవోదీ యోగానసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## సోలార్ విద్యుత్‌దే భవిష్యత్

### ఎపిలో ఉత్పత్తితో దేశమంతటికి సరఫరా
### గుత్తిలో రెన్యూ ఎనర్జీకి శంకుస్థాపన
### చంద్రబాబు బ్రాండ్‌తోనే ఎపికి పరిశ్రమల రాక
### మంత్రి నారా లోకేశ్ వెల్లడి






అనంతపురం,మే16(శ్రీచక్ర) : మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. భారతదేశానికి మొత్తం సరఫరా చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు ఉద్యమం అని పేర్కొన్నారు. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం అని, ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ప్లాజెక్ట్ రూపకల్పన చేశామని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్..సోలార్ ప్రాజెక్టుకు నారా లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఎపిలో పలు సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. రెన్యూ సంస్థ చైర్మన్, సీఈఓ సుమంత్ సిన్హా, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా ... దేశ అవసరాలకు కూడా ఉపయోగ పడనుందని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని లోకేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టు-బడులు పెడుతున్నాయని లోకేష్ వివరించారు. డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తామని లోకేష్ వివరించారు.వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. మన ఆంధ్ర రాష్ట్రం నుంచి భారతదేశానికి మొత్తం మనమే విద్యుత్ సరఫరా చేస్తాం. గడచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క రోడ్డు వేయలేదు, రోడ్డుపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేదు.

## నూతన వధూవరులు జీవితాంతం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### నిండు మనసుతో కొత్త జంటలను ఆశీర్వదించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్







కర్నూలు, మే 16 (శ్రీచక్ర): తన జన్మదిన సందర్భంగా పెళ్లి చేసుకున్న జంటలందరూ జీవితాంతం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మౌర్య ఇన్ కాంప్లెక్స్, పరిణయ ఫంక్షన్ హాల్ నందు వివాహం చేసుకున్న జంటలందరికీ టీజీ కుటుంబ సభ్యులందరూ తమ ఆశీర్వాదాన్ని అందజేశారు. పెళ్లి చేసుకున్న 75 జంటలకు ఒక్కొక్క జంటకు 80వేల రూపాయలు చొప్పున డీడీలను, చెక్కులను రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వారు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటూ సంసారాన్ని చక్కదిద్దుకోవాలన్నారు. తన కుమారుడు మంత్రి భరత్ తో పాటు కుటుంబ సభ్యుల సహకారం ఉన్నందునే తాను సేవా కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నాననీ అన్నారు. తాము చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్లో ఎటువంటి రాజకీయ లబ్దిని కోరుకోవడం లేదని, రాజకీయాల్లోకి రాక ముందు నుంచి కూడా తాము ఎన్నో కార్యక్రమాలు చేసామని టీజీ తెలిపారు. స్థానికంగా ఉంటూ ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందించాలన్నదే తమ కుటుంబ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. మంత్రిగా టీజీ భరత్ కూడా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని, మంత్రిగా కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పరిశ్రమలు రాకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని, వారి గురించి తెలుసుకొని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. పరిశ్రమల రాకతో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తద్వారా ఆ ప్రాంతం అంతయు అభివృద్ధి చెందుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరైతే ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారో అటువంటి వారిని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీ రాజ్యలక్ష్మి, టీజీ శిల్ప, టీజీ కుటుంబ సభ్యులు సునీల్, కృష్ణజోష్ణ, రవిరాజ్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.




కర్నూలు నగరంలో శుక్రవారం ఆపరేషన్ సింధూరతో పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పినా వీర జవాన్లకు ప్రధాన మోడీకి అండగా సంఘీభావం తెలిపిందికి జరిగిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు రామస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది


### ఏడాదిగా ప్రభుత్వ హనీమూన్ ముగిసింది
### మాజీమంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం,మే16(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యిందని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు.. ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టు-కోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యిందని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది.. జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.. అదంతా అమ్యామ్యా అయిపోయిందా? అని సె-టైర్లు వేశారు.. ఒక్క గింజ కూడా బయటకు వెళ్లదు అన్నారు.. మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇక, ఎకరం 99 పైసలు ఇవ్వడం దేశం లో ఎక్కడైనా ఉందా..?పోలీసులతో ప్రభుత్వాలు నడుపుతానంటే కలకలం జరగదు.. మీరు ఏ విచారణ అయిన చేసుకోండి.. నీతి నిజాయితీగా చేసుకోండి అని సూచించారు.. ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ స్లపై మంత్రి చెప్తున్న మాటలు బూటకం అన్నారు.. జిల్లా నుంచి గెలిచి డిప్యూటీ- సీఎం అవ్వడం పవన్ కల్యాణ్ అదృష్టంగా పేర్కొన్న ఆయన.. పవన్ కల్యాణ్ రైతులు దగ్గరకి రాకపోవడం రైతులు దురదృష్టకరం అన్నారు.. మీా

## రక్షణ బలగాలకు ఆత్మస్థైర్యం

### ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలు
### జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి,మే16((శ్రీచక్ర) జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.



## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి టి.జి భరత్




కర్నూలు, మే 16 (శ్రీచక్ర): కర్నూల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పరిశీలించారు. శుక్రవారం సీ.క్యాంపు రైతు బజార్లో మినిట్ టూ మినిట్ సీఎం చంద్రబాబు కార్యక్రమానికి అనుగుణంగా ఏర్పాట్లు ఎలా చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్లో ఇంకా పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రైతు బజార్ విస్తరణకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చిస్తానని మంత్రి తెలిపారు.


## యుద్ధాలను సమర్థవంతంగా ఎదుర్కొనే అత్యుత్తమ టెక్నాలజీ ప్రధాని మోదీ తీసుకొచ్చారు.. మంత్రి టి.జి భరత్



కర్నూలు, మే 16 (శ్రీచక్ర): భారతదేశంతో యుద్ధం చేయాలంటేనే పాకిస్థాన్ భయపడే పరిస్థితికి వచ్చిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం ఆపరేషన్ సింధూర్‌లో వీరోచితంగా పోరాడిన త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల స్థావరాలను త్రివిధ దళాలు సమర్థవంతంగా ధ్వంసం చేశాయని అన్నారు. త్రివిధ దళాలతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్ ఎలాంటి కుయుక్తులు పన్నినా ధీటుగా ఎదుర్కొనేలా ప్రధాని మోదీ టెక్నాలజీ తీసుకొచ్చారన్నారు. మరోసారి యుద్ధం చేయాలంటే పాకిస్థాన్ హడలెత్తిపోయే పరిస్థితి తీసుకొచ్చామన్నారు. ఆటం బాంబు వేసేందుకు పాకిస్థాన్ ఆలోచన చేస్తే..దాన్ని అమలు చేసేలోపే దాన్ని కూల్చేసే టెక్నాలజీ భారత్ వద్ద ఉందని మంత్రి టి.జి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్, మాజీ మంత్రి కే.ఇ. ప్రభాకర్, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, బి.జే.పి జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీవికి పుట్టినరోజు వేడుకలు చెప్పిన జర్నలిస్టులు

### జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని వినతి



కర్నూలు, మే 16 (శ్రీచక్ర): ఉమ్మడి ఏపీ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు టి జీ వెంకటేష్ 75వ జన్మదిన వేడుకల శుభాకాంక్షలను సీనియర్ జర్నలిస్టులు మిాసాల రామస్వామి, వలి, రవి, వరప్రసాద్ లు శుక్రవారం తెలిపారు. జర్నలిస్టులు తమ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ సౌకర్యం, అన్ని ప్రైవేటు హాస్పిటల కు హెల్త్ కార్డు వర్తింపు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాకీర్, శీను, సుధాకర్, జయ బాబు, శంకర్, పాల్గొన్నారు.

## స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనం

మంత్రాలయం, మే16, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఘనంగా ఊరేగించారు. శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో ముందుగా శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష అభిషేకాలు నిర్వహించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం ఉయ్యాల మంటపంలో ఉత్సవ రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 16 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు. స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20 అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

**1700 మంది పోలీసులతో భారీ బందోబస్తు**
**పోలీసులు అప్రమత్తంగా ఉండాలి**
**బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, మే 16 (శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కర్నూలు పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని కేంద్రీయ విద్యాలయంకు ఎదురుగా ఉన్న మెగా సిరి ఫంక్షన్ హాల్ లో పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటించే రూట్ ౘ రూఫ్ – టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. చేయకూడనవి, చేయవలసిన వాటికి గురించి తెలిపారు. అడిషనల్ ఎస్పీలు 4 గురు , 11 మంది డిఎస్పీలు, 53 మంది సిఐలు, 101 మంది ఎస్సైలు , 383 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 680 మంది కానిస్టేబుళ్ళు , 51 మంది మహిళా పోలీసులు, 416 మంది హోంగార్డులు, 5 సెక్షన్ల ఏ ఆర్ సిబ్బంది, 6 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. కర్నూలు జిల్లా ఎస్పీతో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ కర్నూలు రేంజ్ పరిధిలోని అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరికో ప్రాణదానం

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, మే 16 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరుకో ప్రాణాపాయం నుంచి కోలుకున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు రాజకీయాల వల్ల అభివృద్ధి బాగా కొంటుపడేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం వల్ల పనులు సక్రమంగా జరిగేవి కావన్నారు. ఎంతోమంది రోగులకు





ఉపయోగపడే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కొరకు స్థల సేకరణకు ఎంతగానో అడ్డుకున్నారని, ఈరోజు అదే బెడ్ బ్యాంకు వల్ల సంవత్సరానికి పదివేల యూనిట్ల ఇవ్వగలుగుతున్నామని అన్నారు. దీని ద్వారా ఎంతోమంది రోగుల ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పంచలింగాల వద్ద రైల్వే ప్రాజెక్టును అప్పటి కేంద్ర రైల్వే సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందని దానిని కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారని అన్నారు. అది ఇప్పుడు త్వరలోనే ప్రారంభం కానుందని టీజీ తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు పెట్టిన తర్వాత ప్రతి ఒక్కరిలో రక్తదానంపై మంచి అవగాహన కలిగిందన్నారు. అప్పటికంటే ముందే కర్నూల్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కర్నూలు రెడ్ క్రాస్ సొసైటీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, కేజీ గోవింద్ రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, శ్రీనివాస్, ఎస్కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని విన్నత్నంగా శిరోమండన కార్యక్రమం






కర్నూలు, మే నెల వై (శ్రీచక్ర): జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించీ వర్కింగ్ జర్నలిస్ట్ మరణిస్తే రూ. 25 లక్షల ఎక్స్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సీనియర్ జర్నలిస్టు రామస్వామి విన్నత్నంగా శిరోమండన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కెమెరామెన్ స్వర్గీయ సురేంద్రబాబు కుటుంబాన్ని ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించాలి. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి 1, యూట్యూబ్ న్యూస్ ఛానల్ లకు జిల్లాకు 10 అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలి. 2, జర్నలిజం లో 15 ఏళ్లకు పైగా పనిచేస్తున్న వారికి పెన్షన్ ఇవ్వాలి, 3, హెల్త్ కార్డ్స్ అన్ని ప్రైవేటు హాస్పిటల్లో వర్తింపుకు చర్యలు తీసుకోవాలి. 4,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. 5, ప్రెస్ క్లబ్ నిర్మాణం చేపట్టాలి. 6, జర్నలిస్టు మరణిస్తే 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ఆ కుటుంబానికి భద్రత కల్పించాలి. 7, రైల్వే పాసులను పునరుద్ధరించాలి. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులో రంగా, రవి, శ్రీను, వల్లి, రఫీక్, సురేష్ తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారు కురువలకు ప్రత్యేక ఫేడరేషన్ ఏర్పాటు చేయాలి.. -కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న

మంత్రాలయం, మే 16(శ్రీచక్ర) : గొర్రెల పెంపకమే ప్రధాన వృత్తిగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కురువ కులస్థుల మొర ఆలకించండి ముఖ్యమంత్రి గారు అంటూ.. కురువలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, కర్నూలు జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి తమ కులానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో 35 లక్షల ఓటర్లు ఉన్నప్పటికీ కురువ కులస్థులకు రాజకీయ ప్రాధాన్యత లేదు. గోర్రేల కాపరులు గోర్రేలు మెపుకునేందుకు కూడా నేటికీ కట్టుబాట్లు ఉన్నాయి. వాటిని భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెత్తందారులు అధికారులు మా పైన పెత్తనం చెలాయిస్తూ అంటరాని వారుగా చూస్తూన్నారు. గోర్రేలు,మేకలు 100% సబ్సిడీపై (పిఎంఅర్ వై) కింద ఇవ్వాలని ప్రతి గ్రామంలో గొర్రెలు మేపేందుకు భూమి కేటాయించాలి, ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలి. కుల సర్టిఫికెట్ల మంజూరులో ఎలాంటి సౌలభ్యం కల్పించడం లేదు. వానా కాలంలో గొర్రెలు ఉంచుకునేందుకు షెడ్లను 90% సబ్సిడీపై మంజూరు చేయాలి. ప్రతి గొర్రెల కాపరికి ఇల్లు మంజూరు చేయాలి,అలాగే గొర్రెలు, మేకల కాపలాదారులకు దొంగల బారి నుంచి కాపాడుకునేందుకు ఆయుధాల లైసెన్స్ మంజూరు చేయాలి. ఉన్ని పరిశ్రమకు ప్రభుత్వము హబ్ ఏర్పాటు చేయాలి, ఇటీవల కాలంలో గొర్రెల దొంగతనాలు పేరుగుతున్నప్పటికీ పోలీసులు కొన్ని ప్రాంతాల్లో కేసులు నమోదు చేయడం లేదు,చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కురువ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్లు మంజూరు చేయాలి. ప్రమాద భీమా పథకం కింద గోర్రేల కాపరుల కు పది లక్షలు ఎక్స్రేషియా ఇవ్వాలి. కురువ రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గోర్రేల కాపరుల ఫేడరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



## కూటమి ప్రభుత్వంతో విద్యకు ప్రాధాన్యత -రూ. 1.22 కోట్ల తో నూతన భవనాలకు భూమి పూజ -టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం , మే 16, (శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం విద్య కు ప్రాధాన్యం ఇస్తుందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో రూ. 1.22కోట్ల తో మంజూరైన కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల నూతన భవనాలకు ప్రిన్సిపాల్‌శాంతి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్రసర్వ శిక్షణ అభియాన్ పథకం కింద కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలకు ఆరు రూములు, రెండు టాయిలెట్లుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.22 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాల తో నిర్మాణాలు చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు , గ్రామ నాయకులు ఆయనకు పూలమాలలు వేసి సత్కరించారు. పాఠశాల లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తా మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో కస్తూర్బాపాఠశాలకు





తాగునీటి సమస్య కొరత ఉందని ఎంఈఓ ఖాజ మొహీనీద్దిన్ , పాఠశాల ప్రిన్సిపల్ శాంతి , ఉపాధ్యాయినీలు కృష్ణవేణి లు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన స్పందిస్తూ త్వరలోనే ఉన్నత అధికారులతో మాట్లాడి పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ మోహినుద్దీన్, ఉపాధ్యాయులు కృష్ణవేణి , భ్రమరాంబిక , ఏఈ రంగరాజు మండల నాయకులు మాజీ జెడ్పిటిసి ఆర్ లక్ష్మయ్య , గోపాల్ రెడ్డి ,నర్సన్న , పవన్,గోపాల్, వీరేష్, మాలపల్లి లక్ష్మన్న మరియు మండల, చిలకలడోనా గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య..



వెల్దుర్తి మే 16 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామానికి చెందిన ఇదురు భాష కుమార్తె సయ్యద్ కరిష్మాబి (15) సంవత్సరాలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ఇదివరకు జరిగిన పదవ తరగతి ఫలితాలలో మార్కులు తక్కువగా వచ్చాయి అన్న నెపంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని టైంలో ఫ్యాన్ కొండుకి ఉరి వేసుకుని మృతి చెందింది. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో మృతురాలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రహదారి భద్రతపై అవగాహన. పలు కేసులు నమోదు 27 బైక్ లు సీజ్.





రామచంద్రపురం, మే 16(శ్రీచక్ర)రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో రామచంద్రపురం వి. ఎస్. ఎమ్ కాలేజీ ప్రిన్సిపాల్ , హెచ్ ఓ డీ లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలలో విద్యార్థుల విద్యార్థులకు రహదారి పాత్ర తప్ప వాళ్ళు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా రావాణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘానికి మూల స్తంభాలు,దేశానికి పట్టుకొమ్మలు విద్యార్థులే అని, రోడ్డు ప్రమాదాల్లో ఒక్క విద్యార్థి ప్రాణంకూడా పోకుండా ఉండాలన్నదే రవాణాశాఖ ధ్యేయమని, రహదారి భద్రతలో కీలకపాత్ర తల్లితండ్రులదని విద్యార్థికి భోజన క్యారియర్ తో పాటూ హెల్మెట్ ని అందించే బాధ్యత తల్లితండ్రులదే అని హెల్మెట్ ధరించే విధంగా అలవాటు చెయ్యాలని ఆయన పేర్కొన్నారు . ఇప్పటికే కోనసీమ జిల్లాలో 4 కాలేజీల విద్యార్థులపై రహదారి భద్రతా ఉల్లాంఘనలు క్రింద కేసులు నమోదు చేసి 79 మోటార్ బైక్స్ సీజ్ చేశామని శుక్రవారం వి.ఎస్.ఎమ్ కాలేజీ విద్యార్థులపై రహదారి భద్రతా నియమాలను ఉల్లనీఘన క్రింద కేసులు నమోదు చేసి 27 మోటార్ బైక్ లు సీజ్ చేశామని, కేవలం నిర్లక్ష్యం, అవగాహనా లోపం వలనే రోడ్డు ప్రమాదాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని రహదారి భద్రత విషయంలో ఉపేక్షించేది లేదని ఇకపై కఠినంగా వ్యవహారిస్తామని ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా డీటిఓ తెలియజేశారు. ఈ దాడుల్లో మోటార్ వెహికల్స్ ఇన స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, లక్ష్మి శ్రీదేవి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న హాసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు

రామచంద్రపురం,మే 16(శ్రీచక్ర) ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి సంఘీభావంగా కాకినాడలో నిర్వహించిన తిరంగా యాత్రకు భారీస్థాయిలో ప్రజలు తరలివచ్చి పాల్గొన్నారు. ఈసందర్బంగా కాకినాడ మెయిన్ రోడ్ టు టౌన్ నుండి మసీద్ సెంటర్ వరకు తిరంగా యాత్ర నిర్వహించారు ఈ యాత్రలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొన్నారు.




## కిశోరి బాలికలకు అవగాహన ..





వెల్దుర్తి మే 16 (శ్రీ చక్ర) :మండల పరిధిలోని చెరుకులపాడు, కుసనపల్లె, గ్రామాలలో కిశోరి బాలికల వికాసం కార్యక్రమం ఐసిడిఎస్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కిశోర వికాస కార్యక్రమాన్ని ఉద్దేశించి డిస్టిక్ ఆఫీసర్ డి. శైలజ కుమార్, ఆర్కే ఎస్ కే జిల్లా అధికారి డాక్టర్ మల్లికార్జున, మాట్లాడుతూ బాలికలకు రక్తహీన గురించి క్లుపంగా వివరించారు యుక్త వయసులో వచ్చే మార్పుల గురించి సమస్యల గురించి అవగాహన కల్పించారు. కలుషితం నీరు తాగడం వల్ల పరిశుభ్రత గురించి వికాస బాలికలకు తెలియజేశారు .బాల్య వివాహాలు చేసుకోవడం వలన వచ్చే సమస్యల గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం 18 ఏళ్ల సంవత్సరం తర్వాతనే వివాహం చేసుకోవాలని తెలియజేశారు. బాలవివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు బాల్య వివాహాలు ఎవరైనా ప్రోత్సహిస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అన్నపూర్ణాదేవి, సుమలత, నిర్మల ,అనంతమ్మ, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## డిమాండ్లు నెరవేరకపోతే రిలే నిరాహార దీక్ష ఉద్యమాన్ని ఉధృతం చేస్తాంఏ టి ఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు





బుట్టాయిగూడెం మే 16 ( శ్రీ చక్ర)షెడ్యూల్ ప్రాంత విద్యా నియమా గల చట్టం (టి ఏ సి) గిరిజన సలహా కమిటీ ను వెంటనే ఏర్పాటు చెయ్యాలని, మెగా డీఎస్సీలో నోటిఫికేషన్ షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని ఏ టి ఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాములు డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలియజేస్తూ అక్కడ సమావేశమైన గాడిదబోరు, వీరన్నపాలెం,మర్రిగూడెం ఆదివాసీను ఉద్దేశించి మాట్లాడారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీ నెరవేర్చాలంటే మెగా డీఎస్సీ షెడ్యూల్డ్ ప్రాంత పోస్టులను మినహాయించి ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని,ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ ఇవ్వకపోతే ఆదివాసి నిరుద్యోగులు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మరియు నిరుద్యోగ సమస్య ఏజెన్సీలో అధికమవుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సోదెంముక్కయ్య, జాయింట్ సెక్రెటరీ తెల్లం లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవిప్రసాద్, ఏ టి ఏ నాయకులు తెల్లంగంగరాజు,సరియం నాగేశ్వరరావు,కొవ్వాసుఉ సయ్య నూపా పార్వతి, కొమరం లక్ష్మణరావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లాప్రధానకార్యదర్శి కుంజాకృష్ణంరాజు,మండలఅధ్యక్షులు రవ్వాబసవరాజు,పూనెం మల్లేశ్వరావు సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు , బన్నె బుచ్చిరాజు, పిడిఎస్యు నాయకులు బన్నే వినోద్ పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన సమితి నాయకులు తెలిపేటి వెంకటరెడ్డి, బడగంటి కుమార్ రెడ్డి,రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నిరుద్యోగ యువకులు మడకంరమేష్,బుద్ధుల నాగేంద్రబాబు,కణితిశ్రీకాంత్,కుంజవెంకన్నబాబు, కొమరంరాము,మడకం దుర్గారావు,గోరం పెంటరావు, బన్నే వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పలు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, మే 16(శ్రీచక్ర)గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం కే గంగవరం మండలంలోని పలు గ్రామా లలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కే గంగవరం మండలంలోని గంగవరం గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దింశెట్టి వారి పాలెం , కోటిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోట , కోట గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజువారి కోట , బట్లపాలిక గ్రామం నుండి కావూరి వారిపేట రోడ్డు , ఎర్రపోతవరం గ్రామం నుండి రాళ్లగుంట గ్రామం వరకు సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసి ఫైలాన్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం,కే గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, , ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు.

### స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం మే 16( శ్రీ చక్ర )శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మంది రం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పి సి ఎ పి ఎన్ డి టి యాక్ట్, ఏఆర్టి అండ్ సరోగసి యాక్ట్ అమలుపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమాజంలో స్త్రీ, పురుష బేధం ఉండకూడదని, అన్ని రంగాల్లో స్త్రీలు ముందంజలో ఉంటున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్లో వెల్లడించిన, పరీక్షలు నిర్వహించుకునే వారు ప్రలోభ పెట్టీ ఫలితాలను తెలుసుకుంటే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని తెలిపారు. గత సంవత్సరం కంటే కాళ్ళ , పెనుమంట్ర మండలాల్లో సెక్స్ రేషియో తగ్గడంపై తగిన సమీక్ష నిర్వహించాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. జిల్లాలోని 159 స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలన్నారు.ఆనిద్ర వస్తున్నారు. అలాగే ఏ విధమైన అనారోగ్య కారణాలు లేకుండా రెండవ కాన్పు, ఇద్దరు ఆడపిల్లలు ఉండి మూడవ కాన్పు అబార్షన్ చేయించుకున్న వారి జాబితాను క్రోడీకరించి విపులంగా సమీక్షించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అకారణ అబార్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు కొత్త స్కానింగ్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతులను, ఒక స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కు, తొమ్మిది రిజిస్టర్ స్కానింగ్ సెంటర్లలు మోడీఫికేషన్స్, ఏఆర్టి లెవెల్ లో అనుమతికి ఒక దరఖాస్తు, డెకాయ్ ఆపరేషన్ నిర్వహణకు చార్జీలను రూ.వెయ్యి నుండి రూ.1800 కు పెంచడం, మూడు స్కానింగ్ మిషన్లను యూపీహెచ్సీ నుండి సిహెచ్ లకు తరలింపు, ఒక స్కానింగ్ సెంటర్ మూసివేతకు ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. చర్చించిన అనంతరం అన్ని అంశాలను సమావేశంలో ఆమోదించడం జరిగింది. భీమవరం డివిజన్లో ఎనిమిది ప్రభుత్వ, 71 ప్రైవేటు మొత్తం 79 స్కానింగ్ సెంటర్లు, నరసాపురం డివిజన్లో 12 ప్రభుత్వ, 68 ప్రైవేటు మొత్తం 80 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో జనవరి నుండి మార్చి వరకు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు జిల్లాలోని ఫెర్టిలిటీ సెంటర్లలో నమోదైన ఏఆర్టి అండ్ సరోగసి కేసులపై సమీక్షించారు.చివరిగా దోమల రకాలు వ్యాప్తి చేయు వ్యాధులు, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఎండ తీవ్రతకు గురికాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, డెంగ్యూ వ్యాధి లక్షణాలకు సంబంధించిన కరపత్రాలను, గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి. భీమారావు, డిఎం అండ్ హెచ్ డాక్టర్ జి.గీతా బాయ్, ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, డీఎస్పీలు ఆర్.జి జై సూర్య, శ్రీ వేద, డి.విశ్వనాథ్, ఇన్చార్జ్ డిపిఎమ్ఓ డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి, డాక్టర్ భావన, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను వెంబడించి మహిళ మెడలో బంగారం చోరీ

కాజులూరు,మే 16(శ్రీచక్ర) ఒక బైక్ పై భార్యాభర్తలు వెళుతుండగా, మరో బైక్ పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని వెంబడించి మహిళ మెడలో బంగారం వస్తువులను బలవంతంగా లాక్కుని వెళ్లిన సంఘటన గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈమేరకు గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్, బాదితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . కాజులూరు మండలం అంద్రంగి గ్రామానికి చెందిన బండారు త్రిమూర్తులు, అతని భార్య సూర్యకాంతం గురువారం తెల్లవారుజామున 4గంటల సమయంలో మోటార్ సైకిల్ పై కాకినాడ బంధువుల ఇంటికి వెళ్తున్నారు. పెనుమళ్ల గ్రామం కూడళ్ళోకి వచ్చేసరికి ఊరి చివర మరోవమలుపు నుండి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పై వారిని వెంబడించారు. పెనుమళ్ళ గ్రామం దాటిన తర్వాత మర్రిచెట్టు వద్దకు వచ్చే సరికి ఒక్కసారిగా వెనుక నుంచి వచ్చి బైక్ పై వెళుతున్న త్రీమూర్తులు బార్య సూర్యకాంతం మెడలో ఉన్న సుమారు 52 గ్రాములు బంగారు పుస్తెలతాడు, నల్లపూసల దండను బలవంతంగా లాక్కుని జగన్నాదగిరి వైపు పారిపోయారు. నిందితులను వెంబడించినా ఫలితం లేకపోవడంతో బాధితులు గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం 17 మే 2025

# సైదాపురం లో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై కలెక్టర్ కు పిర్యాదు



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మే 16రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, మైనింగ్ లో అక్రమాలు అవినీతి ఇస్తానుసారంగా పెరిగిపోయిందని, ఈ అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం నాడు నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ నాయకులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గూడూరు నియోజకవర్గం వైసీపీ నేత మేరీగా మురళీధర్ తదితరులు కలెక్టర్ ఆనంద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ యొక్క అవినీతి అక్రమాలపై,తగు చర్యలు తీసు కోవాలని వారు కోరారు.

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

విజయవాడ, మే 16, ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (ఖఓఒం), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు. ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించరా?. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# మన మిత్రలో మరిన్ని సేవలు

విజయవాడ, మే 16, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి. వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

# ఆపరేషన్ సింధూర్ దేశ అత్యున్నత విజయం

## పలువురు మాజీ జవాన్లకు ఘన సన్మానం.తిరంగ యాత్రలో పాల్గొన్న మంత్రి సుభాష్





కె. గంగవరం,మే 16(శ్రీచక్ర) ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం దేశ ఔన్నత్యానికి, దేశ సమగ్రతకు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం దేశ సుస్థిరతకు, ఐక్యతకు నిదర్శనం అని, ఆపరేషన్ సింధూర్ లో త్రివిధ దళాల శౌర్యం, ధైర్యం త్యాగాలకు అద్దం పడుతుందన్నారు. శుక్రవారం కె. గంగవరం మండలం ఎర్ర పోతవరం గ్రామంలో అమర జవాన్ లకు ఘన నివాళులు అర్పిస్తూ తిరంగ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహోరాత్రులు శ్రమిస్తున్న వీర జవాన్ల సేవలు అనితర సాధ్యం అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలుగా ఎంతో సాహసోపేతంగా త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచిందన్నారు. కోట్లాదిమంది భారతీయులు సగర్వంగా తలపై ఎత్తుకొని భారత్ కు జేజేలు పలుకుతున్నారన్నారు. త్రివిధ దళాలకు అండగా నిలిచిన దేశ ప్రజలందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరంగా యాత్రలో భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. ఈ తిరంగ యాత్రలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు అధికారులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. తొలుత భారత సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన జవానులు లంక సత్యనారాయణ, కే కృష్ణమూర్తి, ఏలూరి భద్ర రావు, టేకుమూడి నాగేశ్వరరావు లను మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూలమాలలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

# రాబోయే ఖరీఫ్ సీజన్లో జిల్లాలో నాణ్యమైన, సాగు రకాలను పండించడానికి కార్యాచరణ సిద్ధం చేయాలి. -జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.





భీమవరం మే 16 (శ్రీచక్ర )శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో రాబోయే ఖరీఫ్ సీజన్లో జిల్లా, మండల ప్రాంతాలవారీగా ఖరీఫ్ సీజన్లో వరి సాగు రకాలపై జిల్లా, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పండిస్తున్న పిఆర్ 126 వరి రకాన్ని ఎగుమతి దారులు, వినియోగదారులు, ప్రాధాన్యత చూపకపోవడం వలన ఈ రకాన్ని ప్రోత్సహించకూడదని వ్యవసాయ అధికారులకు సూచించారన్నారు. ప్రత్యామ్నాయ రకాలైన ఎన్ ఎల్ ఆర్ 3238, ఎన్ టి యు 1293, ఎం టి యు 1010, ఎం టి యు 1224 వరి రకాలను ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యముగా ప్రతి వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో విధిగా రైతులతో చర్చించి ఆయా ప్రత్యామ్నాయ రకాలను ఖరీఫ్ పంటకు సాగు చేయించాలని ఆదేశించారు. ఎం టి యు 1010 వరి రకం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరణ నిలిపి వేయడం వలన ఆ వరి రకం పండించినప్పుడు బయట మార్కెట్లో ఎగుమతులకు వెళ్లలేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే సేకరించే విధంగా అనుమతి కొరకు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయాలని డి ఎం సివిల్ సప్లయ్ అధికారిని ఆదేశించారు. సి సి ఆర్ సి కౌలు రైతు కార్డులు తప్పనిసరిగా కౌలు రైతులకు మాత్రమే జారీ చేసే విధంగా వ్యవసాయ అధికారులు, తహసిల్దారులు సంయుక్తంగా కలిసి పోలంబడి కార్యక్రమంలో పట్టాదారు రైతులను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎం సివిల్ సప్లైస్ అధికారి టి.శివరాం ప్రసాద్, డిఎస్ ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ ఎం.రవిశంకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సైంటిస్ట్ గిరిజారాణి, డిపిఎం. వై.నూకరాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కురుగొండ్ల ఆధ్వర్యంలో నేడు తిరంగ యాత్రఆపరేషన్ సింధూర్ విజయవంతం పై, వెంకటగిరిలో జన యాత్ర



శ్రీచక్ర ప్రతినిధి వేంకటగిరి మే 16పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు సృష్టించిన భీభత్స మారణ హోమం పై, భారతదేశం యుద్ధం ప్రకటించి, ఆపరేషన్ సింధూర పేరిట ఉగ్రవాదులను ఏరివేసిన విషయం అందరికీ తెలిసిందే.ఈ నేపథ్యంలో భారత దేశం తరపున పోరాడిన వీర సైనికుల పోరాటం నైపుణ్యం అంతా ఇంత కాదు, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ సింధూర్, పాకిస్తాన్ ను, అతలాకుతలం చేసింది. దీంతో పాకిస్తాన్ దిగివచ్చి భారత్ ను, దాసోహం అంది. దీంతో భారతదేశం పాకిస్తాన్ పై జరిగిన యుద్ధంలో గెలిచి,తన సత్తా చాటింది,దీనికి గాను భారత జవాన్లకు మద్దతుగా, నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణంలో తిరంగ యాత్ర ప్రారంభించడం జరుగుతుందని వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కోరుకొండ్ల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై, దేశం మొత్తం, సెల్యూట్ చేస్తుందని, వెంకటగిరి నియోజకవర్గ ప్రజల సైతం, తిరంగా యాత్ర నిర్వహించి, మన సాయి దళాలకు, కృతజ్ఞతలు తెలియజేసేందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా, నాయకులు కార్యకర్తలు ప్రజలు, ప్రతి ఒక్కరూ ఈ తిరంగా యాత్ర కార్యక్రమంలో పాల్గొని మన దేశ భద్రత దళాలకు, గౌరవ వందనం చేయాలని ఆయన కోరారు.

# మనమిత్ర స్టాండ్స్ ను, పంపిణి చేసిన ఎంపీడీవో




శ్రీచక్ర ప్రతినిధి సైదాపురం మే 16దేశంలోనే తొలిసారిగా మన మిత్ర పేరుతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ను, ప్రారంభించింది. ఈ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించిన స్టాండ్స్ ను ఆయా సచివాలయాలకు, సైదాపురం మండల అభివృద్ధి అధికారి ఎం పురుషోత్తం శివకుమార్ శుక్రవారం నాడు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన పలు సేవల కార్యక్రమాలను సులభంగా మరియు సమర్థవంతంగా, నిర్వహించేందుకు నిబద్ధతతో ఉన్నామని ఆయన తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వాట్సాప్ నెంబర్(9552300009) ను సైతం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ తప్పదా

**వైసీపీ మాజీ మంత్రి కాకాణి కి, సుప్రీం కోర్టులో చుక్కెదురు**
**బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్ట్**
**కాకాణి కోసం గాలింపు ముమ్మరం చేసిన పోలీసులు**



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మే 16అనుమతి లేని క్వారీలో క్వార్జ్ ను అక్రమంగా తవ్వడమే కాకుండా, భారీ ఎత్తున పేలుడు పదార్థాలు వినియోగించిన కేసులో ముద్దాయిగా ఉన్న మాజీ మంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. అరెస్టు భయంతో గత రెండు నెలలుగా అజ్ఞాతంలో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించగా పిటిషన్ ను, కోర్టు కొట్టి వేసింది. కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు కావడం మినహా ఆయన వద్ద ఇంకేమి ప్రత్యామ్నాయం లేదనీ విశ్లేషకులు అంటున్నారు.వివరాల్లోకి వెళితే నెల్లూరుజిల్లా సైదాపురం మండలంలో సుమారు వందకు పైగా గనులు ఉన్నాయి. కొంత మందికి సొంత గనులు ఉండగా, ఇంకొంత మంది ప్రభుత్వం నుండి గనులను లీజుకు తీసుకుని మైనింగ్ చేసే వారు. ఈ క్రమంలో 2019 ? 2024 మధ్య కాలంలో సైదాపురంలో అనుమతి లేని గనుల్లో పెద్ద ఎత్తున క్వార్జ్ ( తెల్లరాయి ) తవ్వకాలు చేపట్టి వందల కోట్ల రూపాయల తెల్లరాయిని విదేశాలకు తరలించారు. ఈ మొత్తం వ్యవహారం వైసిపి నేతల కనుసన్నల్లోనే సాగినట్లు ప్రచారం. మరో వైపు మాజీ మంత్రి, ప్రస్తుత వైసీపి నెల్లూరుజిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలోనే ఈ అక్రమ మైనింగ్ జరిగినట్లు ఇటీవల గనుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. గనుల శాఖ నివేదిక ఆధారంగా పొదలకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ4 ముద్దాయిగా ఉన్నారు. అనుమతి లేని క్వారీలో అక్రమంగా మైనింగ్ చేయడమే కాకుండా, మైనింగ్ లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు వినియోగించారని కూడా పోలీసులు కేసులో పేర్కొన్నారు. పేలుళ్ల కారణంగా తమ ఇళ్లు బీటలు వారుతున్నాయని స్థానిక గిరిజనులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని అడగ్గా, వారిని కాకాణి గోవర్ధన్ రెడ్డి బెదిరించారని ఆ కేసులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును కూడా జత చేశారు.కేసు నేపధ్యంలో తనను అరెస్టు చేస్తారని భావించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి రెండు నెలల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కేసును కొట్టి వేయాలని హైకోర్టును ఆశ్రయించగా కోర్టు దానికి నిరాకరించింది. తర్వాత హైకోర్టులోనే ముందస్తు బెయిల్ పిటిషన్ ను దాఖలు చేయగా కోర్టు దాన్ని కూడా తిరస్కరించింది. ఇక చేసేది లేక అజ్ఞాతంలోనే ఉంటూ ముందస్తు బెయిల్ కోసం ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ ను దాఖలు చేశారు. ఆ పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం బెయిల్ పిటిషన్ ను, విచారించింది. ఏపి ప్రభుత్వం తరపున న్యాయమూర్తి వాదనలు వినిపిస్తూ ముద్దాయి కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ మైనింగ్ చేశారని, దాని వల్ల ప్రభుత్వానికి వందల కోట్లు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అనుమతి లేని క్వారీలో మైనింగ్ చేయడమే కాకుండా, మైనింగ్ కు పేలుడు పదార్థాలు వినియోగించారని, ప్రశ్నించిన గిరిజనులను చంపేస్తామంటూ బెదిరించారన్నారు. విచారణ కోసం ఎన్ని సార్లు నోటీసులు ఇచ్చినా అందుబాటులో లేరని, ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు. ఆయనకు గతంలో నేర చరిత్ర కూడా ఉందని న్యాయవాది పలు కేసులను ప్రస్తావించారు. ఇదే క్రమంలో న్యాయమూర్తి? పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. విచారణ సహకరించకుండా ఉంటే ముందస్తు బెయిల్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. దీనిపై వాదనలు కూడా అనవసరం అని ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టేస్తున్నామని అడగ్గా, పిటిషన్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తరపు న్యాయవాది పిటిషన్ ను వాపసు తీసుకుంటామని అభ్యర్థించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి వాపసు తీసుకునేందుకు తాము అంగీకరించమని చెబుతూ ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టి వేశారు.



# స్పోర్ట్స్ న్యూస్

## కోహ్లీ, రోహిత్ కెప్టెన్సీలో టెస్ట్ అరంగేట్రం చేసిన ఆటగాళ్లు వీరే..

భారత క్రికెట్ జట్టు స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకరి తర్వాత ఒకరు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. ఇద్దరూ భారత జట్టులో అత్యుత్తమ కెప్టెన్లుగా కూడా ఉన్నారు. ఈ విషయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్‌లో ఎంతమందికి అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చారో ఇప్పుడు తెలుసుకుందాం. భారత క్రికెట్‌ను మరో స్థాయికి తీసుకెళ్లడంలో విరాట్ కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీ ప్రధానంగా నిలిచింది.విరాట్ కోహ్లీ చాలా మంది ఫాస్ట్ బౌలర్లకు అరంగేట్రం చేసే అవకాశాన్ని కల్పించాడు. 2014 నుంచి 2022 వరకు టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో 13 మంది ఆటగాళ్లు టెస్ట్ అరంగేట్రం చేశారు. ఇందులో పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్, జయంత్ యాదవ్, నమన్ ఓజా,హనుమ విహారి, రిషబ్ పంత్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, స్పిన్నర్లు కరణ్ శర్మ, కరుణ్ నాయర్, ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ షాబాజ్ అహ్మద్ ఉన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఉన్నత స్థాయికి ఎదిగారు.ఆ కోణంలో చూస్తే రోహిత్ శర్మ 2022 నుంచి 2024 వరకు కెప్టెన్‌గా ఉన్నాడు. 2 సంవత్సరాలు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ రోహిత్ శర్మ 11 మంది ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చాడు. ఇందులో ఆకాశ్ దీప్, వికెట్ కీపర్ కేఎస్ భరత్, ఇషాన్ కిషన్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, వికెట్ కీపర్ సర్ఫరాజ్ ఖాన్, ముఖేష్ కుమార్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, ప్రసిద్ధ్ కృష్ణ, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లకు రోహిత్ శర్మ అవకాశం కల్పించాడు.సౌరవ్ గంగూలి కెప్టెన్‌గా ఉన్నప్పుడు 19 మంది ఆటగాళ్లను, ద్రవిడ్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు 11 మంది ఆటగాళ్లను , ధోని కెప్టెన్‌గా ఉన్నప్పుడు గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, రహానే కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఏడుగురు ఆటగాళ్లను, బుమ్రా కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఇద్దరు ఆటగాళ్లను, సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు నలుగురు ఆటగాళ్లను పరిచయం చేయడం గమనార్హం.



## అందుకే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడు: రవి శాస్త్రి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ అందర్నీ ఆశ్చర్యపరిచింది. ప్రపంచంలోనే అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్ అయిన విరాట్ కోహ్లీ.. మరో 2-3 ఏళ్లు ఆడుతాడని అంతా అనుకున్నారు. కానీ అతను సడెన్‌గా రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ షాక్‌కు గురి చేశాడు. బీసీసీఐ తీరు వల్లే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోహ్లీ రిటైర్మెంట్‌పై అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ అసలు కారణం ఏంటో ఎవరికి తెలియదు.విరాట్ కోహ్లీకి అత్యంత సన్నిహితంగా ఉండే టీమిండియా మాజీ క్రికెటర్ రవి శాస్త్రి కూడా.. అతని రిటైర్మెంట్ షాక్‌కు గురిచేసిందని చెప్పాడు. మరో రెండు మూడేళ్లు ఆడాల్సిన సత్తా కోహ్లీకి ఉన్నా.. మానసికంగా బాగా అలసిపోవడంతో ఆటకు వీడ్కోలు పలికాడని చెప్పాడు. కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటనకు ముందు అతనితో మాట్లాడినట్లు కూడా రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.'కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించడానికి వారం రోజుల ముందు అతనితో మాట్లాడాడు. ఆటలో రాణించాల్సినంత రాణించాననే స్పష్టతతో కోహ్లీ ఉన్నాడు. రిటైర్మెంట్ ప్రకటించినందుకు కోహ్లీలో ఎలాంటి బాధ లేదు. చాలా సంతోషంగా ఆటకు వీడ్కోలు పలికాడు. అతని నిర్ణయం నన్ను షాక్‌కు గురి చేసింది. అతనిలో మరో రెండు, మూడేళ్లు ఆడే సత్తా ఉంది. శారీరకంగా కూడా ఫిట్‌గా ఉన్నాడు. కానీ మానసికంగా బాగా అలసిపోయాడు.సాధారణంగా ఓ ఆటగాడు తన బాధ్యతను పూరి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కోహ్లీ మాత్రం జట్టు బరిలోకి దిగినప్పుడు.. అన్ని వికెట్లు తానే తీయాలి, అన్ని క్యాచ్‌లు తానే పట్టాలి, అన్ని నిర్ణయాలు తానే తీసుకోవాలి అన్నట్లు వ్యవహరిస్తాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే మానసికంగా అలసిపోక తప్పదు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.





## ముంబై మాస్టర్ ప్లాన్.. జట్టులోకి విధ్వంసక వీరుడు?

ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ గొప్ప ఆరంభాన్ని పొందలేదు. కానీ తర్వాత హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై జట్టు అద్భుతమైన పునరాగమనం చేసి పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచాడు. ఆ సమయంలోనే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్ 2025ను వాయిదా వేసింది. కానీ ఇప్పుడు ఐపీఎల్ టోర్నమెంట్ మే 17 నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. ఐపీఎల్ 2025 సీజన్ మళ్లీ ప్రారంభమవుతున్న తరుణంలో ముంబై జట్టులో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంగ్లాండ్ కీలక ఆటగాడు విల్ జాక్స్ ఐపీఎల్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వెస్టిండీస్ సిరీస్ కోసం విల్ జాక్స్ ఇంగ్లాండ్ జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో మిగిలిన మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడని తెలుస్తోంది.ఈ క్రమంలో తక్షణ చర్యగా మరో ఇంగ్లాండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టోను జట్టులోకి తీసుకోవాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సారి మెగా వేలంలో జానీ బెయిర్‌స్టో అమ్ముడుపోలేదు. ఈ ఆటగాడిపై ఏ జట్టు కూడా నమ్మకం చూపలేదు. ఇప్పుడు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు జానీ బెయిర్‌స్టోకు ఎన్వోసీ ఇస్తే ఈ ఆటగాడు ముంబై ఇండియన్స్‌లో చేరవచ్చు. ఈసీబీ నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇస్తే నాకౌట్ దశలో బెయిర్ స్టో జట్టులో చేరే అవకాశం ఉంది. మరోవైపు ముంబై ఇండియన్స్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ కూడా ప్లేఆఫ్స్‌కు దూరమవుతాడని ప్రచారం జరుగుతోంది. దక్షిణాఫ్రికా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడే క్రమంలో రికెల్టన్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితిలో ముంబై జట్టు మరో ప్రత్యామ్నాయాన్ని ఆలోచిస్తోంది. ఈ క్రమంలో శ్రీలంక బ్యాటర్ చరిత్ అసలంకాతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసిందే. అసలంక పేరును ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.జానీ బెయిర్‌స్టో గతంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అమ్ముడుపోలేదు. దీంతో ప్లేఆఫ్స్‌లో ఓపెనర్‌గా రోహిత్ శర్మకు జోడీగా బెయిర్‌స్టో మంచి ఆప్షన్ అవుతాడని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఆలోచిస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఆ జట్టు 7 గెలిచి 5 మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. ముంబై జట్టుకు ప్రస్తుతం 2 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. అందులో ఒక మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్ జట్టుతో, మరొకటి పంజాబ్ కింగ్స్‌తో జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించడం ద్వారా ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ కు అర్హత సాధించాలని కోరుకుంటోంది.



## అనుభవజ్ఞులు ఉండగా కుర్రాడికి పగ్గాలా?.. ఈ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఇవ్వండి..!



ఇంగ్లండ్ పర్యటనకు సమయం దగ్గర పడుతోంది. ఐదు టెస్టుల సిరీస్‌కు ఇంకా 15 రోజులు ఉన్నాయంతే. అయినా సరే భారత జట్టు టెస్టు సారథి ఎవరనేది? ఇంకా కొలిక్కి రావడం లేదు. శుభ్‌మన్ గిల్ పగ్గాలు చేపట్టడం లాంఛనమే అని తెలిసినా.. సీనియర్లకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. పేసర్ జస్ప్రీత్ బుమ్రా ను కెప్టెన్‌గా ఎంచుకోవాలని సునీల్ గవాస్కర్ సహ పలువురు మాజీలు బీసీసీఐకి సూచిస్తున్నారు. బుమ్రా మాత్రమే కాదు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కు సైతం అర్హత ఉందని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంటున్నాడు.రోహిత్ శర్మ వీడ్కోలుతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యం అయింది. సీనియర్ విరాట్ కోహ్లీ మళ్లీ టెస్టు సారథిగా ఉండేందుకు ఆసక్తి చూపించినా.. బీసీసీఐ, సెలెక్టర్లు తిరస్కరించడంతో అతడూ అల్విదా పలికాడు. దాంతో, హిట్‌మ్యాన్ వారసుడిగా శుభ్‌మన్ గిల్ పేరును సూచిస్తున్నారు కొందరు. అయితే.. సుదీర్ఘ ఫార్మాట్‌లో పెద్దగా అనుభవం లేని గిల్‌కు నాయకత్వం అప్పగించడం సరికాదని అశ్విన్ అభిప్రాయ పడుతున్నాడు. 'ప్రస్తుతం చాలామంది టెస్టు కెప్టెన్‌గా గిల్‌కు మద్దతు పలుకుతున్నారు.కానీ, అతడు మాత్రమే కాదు జట్టులోని సీనియర్లను కూడా పరిగణించాలిగా. బుమ్రా, జడేజాలకు ఈ ఫార్మాట్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. వీళ్లలో ఒకరిని సారథిగా ప్రకటించడం మంచిది. ఎందుకంటే.. కొత్త కుర్రాడికి బాధ్యతలు ఇచ్చేముందు అతడు అన్నివిధాలా సమర్థుడేనా అని ఆలోచించాలి. గాయాల సాకుతో బుమ్రాకు కెప్టెన్సీ దూరం చేయాలనుకోండం సరైంది కాదు.వెన్ను నొప్పితో బాధపడుతున్న ప్యాట్ కమిన్స్ ( వన్డే, టెస్టుల్లో ఆస్ట్రేలియా సారథిగా కొనసాగుతున్నాడు. అలాంటప్పుడు బుమ్రాను నాయకుడిని చేయడంలో సందేహం అనవసరం. అందుకే.. ఈ ఇద్దరిలో ఒకరిని రెండేళ్ల పాటు కెప్టెన్‌గా, శుభ్‌మన్‌ను డిప్యూటీగా కొనసాగించాలి. అ సమయంలో అతడు జట్టును ఎలా నడపాలో నేర్చుకుంటాడు' అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో వెల్లడించాడు.డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌ను కొత్త కెప్టెన్‌తో మొదలు పెట్టాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సారథిగా గిల్ నూరు మార్కులు కొట్టేశాడని.. యువకుడైన అతడిని నాయకుడిగా చేయడానికి ఇదే మంచి తరుణం అని కోచ్ గంభీర్ సహా, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అనుకుంటున్నారు. సో.. ఇంగ్లండ్ సిరీస్‌కు స్క్వాడ్ ప్రకటన రోజే కొత్త కెప్టెన్ పేరును బీసీసీఐ ప్రకటించే అవకాశముంది.

## ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం.. రానున్న హేజిల్‌వుడ్

మెల్‌బోర్న్: ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్‌మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది.ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు.జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది.ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.




## మే 17న ప్లేఆఫ్ రేసు నుంచి కేకేఆర్ ఔట్!

ఐపీఎల్ 2025లో భాగంగా 58వ మ్యాచ్ మే 17న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య సాయంత్రం 7.30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. పాయింట్ల పట్టికలో ఆర్సీబీ రెండో స్థానంలో ఉండగా.. కేకేఆర్ ఆరో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలని ఆర్సీబీ భావిస్తోంది. మరోవైపు కేకేఆర్ ఈ మ్యాచ్ గెలవడం ద్వారా ప్లేఆఫ్ రేసులో ఉండాలని కోరుకుంటోంది. కానీ ఇప్పుడు కేకేఆర్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ముప్పును ఎదుర్కొంటోంది.నిజానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. గురువారం రోజున బెంగళూరులో భారీ వర్షం కురిసింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం.. మ్యాచ్ జరిగే రోజున బెంగళూరులో వర్షం పడే అవకాశం ఉంది. వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే రెండు జట్లకు చెరొక పాయింట్ లభిస్తుంది. ఈ క్రమంలో ఒక పాయింట్ లభించినా ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. అలా జరిగితే కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. కేకేఆర్ ప్లేఆఫ్ రేసులో కొనసాగాలంటే ఇప్పటి నుంచి జరగబోయే ప్రతి మ్యాచ్‌లో గెలిచి 2 పాయింట్లు పొందాలి.ఐపీఎల్ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడింది. అందులో అజింక్యా రహానే కెప్టెన్సీలోని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 5 గెలిచి 6 ఓడిపోయింది. ఒక మ్యాచ్ రద్దు చేయబడింది. ప్రస్తుతం కేకేఆర్ 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది.వాస్తవానికి భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025ను ఒక వారం పాటు రద్దు చేసింది. ఆ తర్వాత ఇప్పుడు ఈ టోర్నమెంట్ మే 17న మళ్లీ ప్రారంభమవుతుంది. వాయిదా వేయబడిన తర్వాత ఐపీఎల్ 2025 ఫైనల్ తేదీ కూడా మారింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్ మే 25కి బదులుగా జూన్ 3న జరుగుతుంది. ప్లేఆఫ్స్ మే 29 నుంచి ప్రారంభమవుతాయి.



# విపరీతమైన అలసట, కాళ్ళ మంటలు.. మీకీ సమస్య ఉన్నట్టే... జాగ్రత్త!



చాలామంది చిన్న పని చేసినా అలసిపోతుంటారు. అరికాళ్ళు మంటలు, నొప్పులు అంటూ తెగ బాధ పడుతూ ఉంటారు. చేతులు, కాళ్లు తిమ్మిరి వచ్చిందని, విపరీతంగా మరిచిపోతున్నాం అని తెగ బాధపడుతూ ఉంటారు. అయితే అటువంటి వారు ఖచ్చితంగా కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉన్న లోపాలను తెలుసుకొని, మన శరీరంలో విటమిన్ లోపాలు అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా ఆహారాన్ని ప్లాన్ చేసుకోవాలి. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త చాలామందికి కాళ్లు చేతులు తిమ్మిర్లు గా ఉండడం, సూదులతో పొడిచినట్టు నొప్పులుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ సమస్య విటమిన్ బి 12 లోపం వల్ల వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ కంట్రోల్ లో లేనివారిలోనూ ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా నరాలకు సంబంధించిన సమస్యను కలిగి ఉంటుందని చెబుతున్నారు. ప్రతీదానికి అలసట ఫీల్ అవుతున్నారా? ఎవరైనా అరికాళ్ళలో, చేతులలో మండుతున్నట్టు అనిపిస్తే దానిని విస్మరించకూడదు అని వైద్యులకు చూపించవలసిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు. చేతులకు, కాళ్లకు ఎటువంటి గాయాలు కాకుండా మంటగా అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలని చెబుతున్నారు. అంతేకాదు విటమిన్ బి12 లోపం కారణంగా చాలామంది నడుస్తున్నప్పుడు తడబడతారని చెబుతారు. కంటి నిండా నిద్ర పోయినా కూడా ఇంకా అలసటగానే ఉంటుందని, చిన్న చిన్న పనులు చేసి కూడా అలసిపోయినట్లు ఫీలవుతారని చెబుతున్నారు. బలహీనంగా, పాదాలు చల్లబడుతూ ఈ లక్షణాలు ఉంటేసమస్య అదే ఈ పరిస్థితులు దీర్ఘకాలికంగా కొనసాగితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా లేకపోవడం వల్ల పాదాలు చల్లగా ఉంటాయని చెబుతున్నారు. చాలా బలహీనంగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, కళ్లు తిరగడం, చర్మ సమస్యలు, అలసట, గుండె దడ, ఏకాగ్రత లేకపోవడం వంటి అనేక సమస్యలు విటమిన్ బి12 లోపం వల్ల వస్తుందని చెబుతున్నారు. డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్ళు తాగొచ్చా.. లేదా? విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యొద్దు విటమిన్ బి 12 లోపం ఉంటే పాదాలు పసుపు రంగులోకి మారుతాయని చెబుతున్నారు. పాదాలలో రక్త ప్రవాహం నిదానిస్తుందని ఫలితంగా నొప్పులు, సూదులతో గుచ్చినట్టు పోటు ఇబ్బంది పెడతాయని చెబుతున్నారు. కనుక విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యకూడదు. ఆహారంలో పుష్కలంగా విటమిన్ బీ 12 ఉండేలా చూసుకోవాలి, సమస్య తీవ్రమైతే వైద్యులను సంప్రదించాలి.

# ఎండాకాలంలో జుట్టుకు ఆయిల్ రాయాలా? వద్దా? నిపుణులు ఏమంటున్నారో తెలుసా..





ఈ రోజుల్లో చాలామందిని వేధించే సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే జుట్టుకి ఆయిల్ పెడితే వెంట్రుకలు ఊడిపోవు బలంగా ఉంటాయని తరచుగా పెద్దలు,నిపుణులు చెబుతుండటం మనం చూస్తుంటాం. వాస్తవానికి జుట్టుకు నూనె రాయడం వల్ల చాలా ఉపయోగాలే ఉంటాయి. అయితే ఎండాకాలంలో చాలామంది జుట్టుకు ఆయిల్ రాసుకోరు. సమ్మర్ లో చెమట, దుమ్ము, కాలుష్యం వల్ల జుట్టు జిడ్డుగా మారడం, నిర్జీవంగా తయారవడం, చిట్లడం వంటి సమస్యలు సాధారంగా వస్తుంటాయి. దుమ్ము,ధూళి, మట్టి సలుభంగా అంటుకుంటాయి. దీంతో ఆయిల్ రాయాలా వద్దా అనే సందేహం చాలామంది సందేహిస్తుంటారు. సమ్మర్ లో జుట్టుకి ఆయిల్ రాయాలా? వద్దా? వాస్తవానికి ఏ కాలమైనా సరే మీ జుట్టుకు నూనె రాయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో ఇది మరింత అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఎండ తాపానికి మీ జుట్టు బలహీనంగా మారుతుంది. అధిక చెమట,తేమ జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తాయి. దీనికి తోడు సూర్య కిరణాల తాకిడి వల్ల జుట్టు పొడిబారి తన సహజత్వాన్ని కోల్పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ రాయడం జుట్టుకి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు బలాన్నిస్తుంది నూనె మీ జుట్టు కుదుళ్లకు పోషణను అందించి..వాటిని బలంగా చేస్తుంది. తద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది. మెరుపునిస్తుంది నెత్తికి ఆయిల్ రాయడం వల్ల మీ జుట్టు పొడిబారకుండా ఉంటుంది. ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందించి ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. మృదుత్వాన్నిస్తుంది ఎండాకాంలో గరుకుగా మారిన జుట్టును ఆయిల్ మృదువుగా చేస్తుంది. దువ్వెనతో సులభంగా దువ్వుకోవడానికి సహాయపడుతుంది. పెరుగుదలను ప్రోత్సహిస్తుంది సరైన నూనెతో మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. హాని నుండి రక్షిస్తుంది ఆయిల్ ఒక పొరలా ఏర్పడి, దుమ్ము, కాలుష్యం, సూర్యకిరణాల యొక్క హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టును కాపాడుతుంది. ఏ ఆయిల్ మంచిది సమ్మర్ లో కొబ్బరి నూనె,ఆలివ్ ఆయిల్,విటమిన్ అ తో నిండి ఉండే బాదం నూనె జుట్టును మరింత ఆరోగ్యంగా ఉంచుందని..సమ్మర్ లో ఈ మూడింటిలో ఒకదాన్ని మీ జుట్టు రకాన్ని బట్టి ఎంచుకోవాలని నిపుణులు సూచించారు.

## ఈ ఫేస్ మాస్క్ రాసుకుంటే.. మీ ముఖం చందమామలా తళతళా మెరిసిపోతుంది, ఎలా చేసుకోవాలంటే?

ఈ ఎండా కాలంలో బయటకు వెళ్లడం తప్పదు. ఇలా బయటికి వెళ్ళినప్పుడు ఎండ కిరణాల ప్రభావంతో చర్మం చాలా వరకు దెబ్బతింటుంది. ఎండ వేడికి చర్మం నల్లబారడం, మొటిమలు, మచ్చలు రావడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. మార్కెట్‌లో దొరికే కెమికల్ ఆధారిత బ్యూటీ ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో పాటు చర్మానికి నష్టం కలిగించే ప్రమాదం కూడా ఉంది. అయితే మన ఇంట్లోనే లభించే సహజ పదార్థాలతో చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. అందులో బీట్‌రూట్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే బీట్‌రూట్, చర్మం ప్రకాశవంతంగా మారడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని హైడ్రేట్ చేసి, మృదువుగా, నిగారింపుగా ఉంచుతాయి. ఇప్పుడు ఇంట్లోనే తక్కువ సమయంతో తయారు చేసుకునే బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌లను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.. "అమృతాన్ని తలపించే దూద్ దులారి..ఈజీగా ఇలా చేసుకోండి" 1. బీట్‌రూట్-రోజ్‌వాటర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ ముక్కలను మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయండి. వడకట్టి తీసిన రసంలో రెండు టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్, ఒక టీ స్పూన్ నిమ్మరసం కలపండి. ప్రయోజనాలు: చర్మంపై మురికి తొలగిపోతుంది. "నేటి అదృష్ట రాశులు ఇవే.. సింహం,ధనస్సు సహా ఈ 5 రాశుల వాళ్లు డబ్బుతో నిండిపోతారు" నిమ్మరసం వల్ల మచ్చలు తగ్గుతాయి. రోజ్ వాటర్ చర్మాన్ని కూల్ చేసి, తేమను అందిస్తుంది. 2. బీట్‌రూట్-అలోవెరా జెల్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ రసం తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్లు అలోవెరా జెల్ కలపండి. మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 10-12 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగాలి. అలోవెరా జెల్ చర్మానికి తేమను అందించి, చల్లదనాన్ని కలిగిస్తుంది. బీట్‌రూట్ రక్త ప్రసరణను మెరుగుపరచి, సహజమైన వెలుగును చర్మానికి అందిస్తుంది. 3. బీట్‌రూట్-బాదం పౌడర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: రెండు టేబుల్ స్పూన్లు బీట్‌రూట్ రసం, ఒక టేబుల్ స్పూన్ బాదం పౌడర్, ఒక టేబుల్ స్పూన్ పచ్చిపాలు కలిపి పేస్ట్ చేసుకోండి. ముఖానికి మసాజ్ చేస్తూ అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగండి. ప్రయోజనాలు: బాదం పౌడర్ చర్మ మలినాలను తొలగిస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. బీట్‌రూట్ చర్మానికి పోషణను అందించి, ప్రకాశాన్ని పెంచుతుంది. బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌ల ప్రత్యేకతలు సహజ కాంతి: బీట్‌రూట్‌లో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి సహజమైన మెరుపు ఇస్తాయి. మొటిమల నివారణ: యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, చర్మంపై ఏర్పడే మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్య సూచనల తగ్గింపు: విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. రక్త ప్రసరణ మెరుగుదల: చర్మానికి ఉత్తమమైన ఆక్సిజన్ సరఫరా అందించి, ఆరోగ్యవంతమైన గ్లోను ఇస్తుంది. చిట్కా: ఈ మాస్క్‌లు వాడే ముందు ముఖం క్లీన్ చేయడం మర్చిపోకండి. వాడిన తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయడం వల్ల మరింత ఫలితాలు పొందవచ్చు. అలాగే బీట్‌రూట్ మాస్క్ వాడేటప్పుడు పాత దుస్తులు వేసుకోవడం మంచిది, ఎందుకంటే బీట్‌రూట్ మరకలు తొలగించడం కష్టం కావొచ్చు. మొత్తంగా, బీట్‌రూట్ సహజమైన చర్మ సంరక్షణకు ఒక మంచి పరిష్కారం. రోజువారీ బ్యూటీ రొటీన్‌లో ఈ సహజ మాస్క్‌లను చేర్చుకుంటే, కేవలం రెండు మూడు వారాల్లోనే మీ చర్మం తళతళ మెరుస్తుంది!



## టైప్ 5 డయాబెటిస్.. యువతకు దడ పుట్టిస్తుందిగా!





డయాబెటిస్.. ఇప్పుడు సమాజంలో సగానికి ఎక్కువమంది బాధపడుతున్న దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బారిన పడినవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. నిర్లక్ష్యంగా ఉంటే డయాబెటిస్ మన ఆర్గాన్స్ ను పాడుచేస్తుంది. అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. అయితే ఈ డయాబెటిస్ టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ అనే రెండు రకాలు ఉంటుందని ఇప్పటివరకు అందరికీ తెలుసు. అయితే ప్రస్తుతం టైప్ 5 డయాబెటిస్ ఆందోళన కలిగిస్తుంది. ఆందోళన కలిగిస్తున్న టైప్ 5 డయాబెటిస్ ముఖ్యంగా టీనేజర్లను, యువతను టార్గెట్ చేసి ఈ టైప్ 5 డయాబెటిస్ వేధిస్తుంది అని తాజాగా ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని ధ్రువీకరించింది. థాయిలాండ్ రాజధాని అయిన బ్యాంకాక్ లో ఏప్రిల్ 7వ తేదీ నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ లో ఈ టైప్ 5 డయాబెటిస్ గురించి అధికారికంగా ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో టైప్ 5 డయాబెటిస్ బాధితులు ఎందరో తెలుసా ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందినవారు ఈ టైప్ ఫైవ్ డయాబెటిస్ బారిన పడుతున్నారని డయాబెటాలజిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి ఈ టైప్ 5 డయాబెటిస్ వచ్చిందని ఒక అంచనా. ఇది పోషకాహార లోపంతో వస్తుందని చిన్న వయసులో సరైన పోషకాహారం లేని వారు బలహీనంగా ఉండేవారు టైప్ 5 డయాబెటిస్ బారిన పడుతున్నారని చెప్పారు. వీరికి ఇన్సులిన్ అవసరం లేదు టైప్ ఫైవ్ డయాబెటిస్ ఉన్నవారిలో ఇన్సులిన్ చాలా తక్కువగా ఉత్పత్తి అవుతుందని, వీరికి ఇన్సులిన్ ఇంజక్షన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ డయాబెటిస్ ను కంట్రోల్ చేయడానికి మెడిసిన్స్ కంపల్సరీ వాడాలని పేర్కొన్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ బాధితుల మాదిరిగా వీరి శరీరం ప్రతిస్పందించదు.

## శరీరానికి కాల్షియం ఎప్పుడు అవసరం? ఉదయమా లేక సాయంత్రమా?

మన ఎముకలు బలంగా ఉండాలంటే కాల్షియం అనేది అవసరం అని మనం చిన్నప్పటి నుంచి వింటూనే ఉంటాం. వాస్తవానికి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి కాల్షియం ముఖ్యమైన మినరల్. మన శరీరంలో నిల్వ ఉండే మొత్తం కాల్షియంలో 99శాతం ఎముకలు,దంతాల్లోనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే కాల్షియం ప్రాముఖ్యత కేవలం ఎముకలకే పరిమితం కాదండోయ్.. కండరాల సంకోచానికి, నరాల సంకేతాల పనితీరుని కూడా మెరుగుపరటానికి కాల్షియం అవసరం. అనేక రకాల హార్మోన్లు, ఎంజైమ్స్ కార్యకలాపాలకు, మనకు ఎక్కడైనా గాయమైనప్పుడు రక్తం ఆగడానికి జరిగే ప్రక్రియలో కాల్షియం ఒక కీలకమైన పాత్ర పోషిస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది కాల్షియం లోపాన్ని అధిగమించడానికి ట్యాబ్లెట్లు తీసుకుంటున్నారు. అయితే వాటిని ఏ సమయంలో తీసుకోవాలో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. సమయం ఎందుకు ముఖ్యం? ఎముకలు కాల్షియంను సమర్థవంతంగా గ్రహించడానికి సరైన సమయం చాలా ముఖ్యం. కొన్ని సమయాల్లో మనం తీసుకున్న కాల్షియం సరిగ్గా శోషించబడకుండానే జీర్ణవ్యవస్థ ద్వారా బయటకు వెళ్లిపోతుంది. మన శరీరం ఒకేసారి 500-600 మి.గ్రా కంటే ఎక్కువ కాల్షియంను గ్రహించలేదు కాబట్టి మీరు భోజనం తర్వాత వెంటనే 1000 ఎణ కాల్షియం సప్లిమెంట్ తీసుకుంటే అందులో దాదాపు సగం వృధా అయ్యే అవకాశం ఉంది. అందుకే కేవలం మోతాదుపై మాత్రమే దృష్టి పెట్టడమే కాకుండా ఎప్పుడు తీసుకుంటున్నాం అనే దానిపై కూడా శ్రద్ధ వహించడం చాలా అవసరం. ఃవబబి అనీనీఎతినిణ వాతిశ్రీ : వంటకు, ఆరోగ్యానికి ఉత్తమమైన 4 ఆయిల్స్ ఇవే! ఉదయం సమయం సరైనదేనా? చాలా మంది ఉదయం భోజనంతో పాటు కాల్షియం ట్యాబ్లెట్లు తీసుకుంటారు. ముఖ్యంగా కాల్షియంతో పాటు ఇతర విటమిన్లు కూడా ఉండే మల్టీవిటమిన్లను ఉదయం వేసుకునేవారు ఎక్కువ. అయితే ఈ ఉదయం సమయం అందరికీ అనుకూలంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే మీ ఉదయపు ఆహారపు అలవాట్లు కాల్షియం శోషణకు ఆటంకం కలిగించవచ్చు.

## జిమ్ వద్దు, కఠిన ఆహారం వద్దు..డుబ్రో డైట్‌తో కొద్ది రోజుల్లోనే బరువు తగ్గండి!

ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న పెద్ద సమస్య అధిక బరువు. దీంతో బరువు తగ్గేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఫుడ్ తినడం తగ్గించడం, జిమ్ లో గంటల సేపు గడపడం, వాకింగ్ ఇలాంటి అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా కొందరికి బరువు తగ్గడం కలగానే మిగిలిపోతుంది. అయితే మీకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురవుతుందా? జిమ్‌లో గంటల తరబడి కష్టపడినా, యోగా చేసినా, ప్రత్యేకమైన ఆహారాలు తీసుకున్నా ఆశించిన ఫలితం కనిపించలేదా? అయితే డుబ్రో డైట్ ఫాలో అవ్వండి. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గిపోవడం గ్యారెంటీ. డుబ్రో డైట్ అంటే ఏంటీ అమెరికన్ నటి హీథర్ డుబ్రో, ఆమె భర్త ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ టెర్రీ డుబ్రో 'డుబ్రో డైట్'అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకొచ్చారు. ఈ డైట్ తో బరువు తగ్గొచ్చని వాళ్లు చెబున్నారు. ఈ డైట్ ముఖ్య సూత్రం ఇంటర్మిటెంట్ పాస్టింగ్‌అంటే ఒక నిర్దిష్ట టైం దాకా ఫుడ్ తినకుండా ఉండాలి. వారు చెప్పేదాని ప్రకారం ఈ డైట్ కేవలం బరువు తగ్గించడమే కాకుండా చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. డుబ్రో డైట్ మూడు విభిన్న దశల్లో ఫస్ట్ స్టేజ్ - జంప్ స్టార్ట్ బరువు తగ్గించే ప్రయాణానికి ఇది తొలి అడుగు. ఈ దశలో ఆహార నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు రోజుకు కేవలం రెండుసార్లు మాత్రమే భోజనం చేయాలి. మొదటిది 16 గంటల ఉపవాసం తర్వాత.. రెండవది మొదటి భోజనం తర్వాత 8 గంటలకు. ఈ సమయంలో మీ శరీరం ఎనర్జీ కోసం నిల్వ ఉంచిన కొవ్వును వినియోగించడం ప్రారంభిస్తుంది..తద్వారా మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. అయితే ఈ దశలో చాలా మందికి తీవ్రమైన ఆకలి, నీరసం, చిరాకు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ శరీరాన్ని దీనికి మానసికంగా సిద్ధం చేసుకోవడం ముఖ్యం. రెండవ దశ ఈ దశలో ఉపవాసం,ఆహారం తీసుకునే సమయాల్లో కాస్త వెసులుబాటు లభిస్తుంది. మొదటి దశతో పోలిస్తే ఈ దశను ఎక్కువ కాలం పాటు కొనసాగించడం సులభం అవుతుంది. ఈ దశ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడాన్ని కొనసాగిస్తూనే శరీరాన్ని ఒక క్రమమైన, సమతుల్య ఆహారపు దినచర్యకు అలవాటు చేయడం. ఈ సమయంలో ఆరోగ్యకరమైన కొవ్వులు (ఆలివ్ నూనె, అవకాడో వంటివి), ప్రోటీన్లు (గుడ్లు, చికెన్, చేపలు వంటివి) తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన కూరగాయలకు (ఆకు కూరలు, బ్రకోలీ వంటివి) ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ ఆహారాలు ఆకలిని నియంత్రిస్తాయి,జీవక్రియను చురుగ్గా ఉంచడంలో సహాయపడతాయి. ఇడ్లీ, దోశ,పూరీ అక్కర్లేదు..ఉదయం గుప్పెడు శెనగలతో ఆరోగ్యానికి తిరుగులేని బలం! మూడవ దశ ఇది తుది, అతి ముఖ్యమైన దశ. ఇది మీ జీవనశైలిలో ఒక భాగంగా మారిపోతుంది. ఈ దశలో మీరు వారంలో కొన్ని రోజులు మాత్రమే ఉపవాసం ఉంటారు.. మిగిలిన రోజుల్లో సాధారణంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చు. ఈ దశ ముఖ్య ఉద్దేశ్యం మీరు ఇంతకు ముందు కోల్పోయిన బరువును తిరిగి పొందకుండా స్థిరంగా ఉంచుకోవడం. ఈ దశను అనుసరించడం చాలా సులభం. అంతేకాకుండా ఈ దశలో ఒక అష్ట్రవజీబి ఆజీఎ కూడా ఉంటుంది.. అంటే వారంలో ఒకరోజు మీకు నచ్చిన ఆహారాన్ని కొద్ది మొత్తంలో ఆస్వాదించవచ్చు. ఇది మానసికంగా కూడా మిమ్మల్ని రిలాక్స్ గా ఉంచుతుంది. ఈ డైట్ బరువు తగ్గడానికి ఎలా సహాయపడుతుంది? డుబ్రో డైట్ చాలా మందికి బరువు తగ్గడానికి ఒక ప్రభావవంతమైన మార్గంగా నిరూపించబడింది. ముఖ్యంగా ఎవరైతే అప్పుడప్పుడు ఉపవాసం ఉండటానికి సిద్ధంగా ఉన్నారో వారికి ఇది బాగా పనిచేస్తుంది. ఈ ఆహార విధానం మీ శరీరంలోని ఇన్సులిన్ లెవల్స్ ను బ్యాలెన్స్ చేస్తుంది, తద్వారా శరీరం నిల్వ ఉన్న అదనపు కొవ్వును శక్తిగా మార్చి కరిగించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ డైట్ లో చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండటం వల్ల బరువు తగ్గడం మరింత సులభం అవుతుంది.




# నాని-సుజీత్.. ఓ టార్గెట్ సెట్టయ్యింది!



నాచురల్ స్టార్ నాని వరుస హిట్స్‌తో టాలీవుడ్‌లో దూసుకెళ్తున్నాడు. 'సరిపోదా శనివారం', 'హిట్ 3' సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు సాధిస్తూ, తన స్టార్‌డమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. మే 1న వచ్చిన 'హిట్ 3' సినిమా రూ. 100 కోట్ల మార్క్‌ను దాటి, ఈ ఏడాది నాల్గవ అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో నాని ఇంటెన్స్ కాప్ రోల్‌లో అదరగొట్టాడు. నాని రాబోయే సినిమా 'ది ప్యారడైజ్' కూడా భారీ డిమాండ్‌ను సొంతం చేసుకుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం 1980ల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ కాంబోలో వస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఆడియో రైట్స్ ఇప్పటికే రూ. 18 కోట్లకు అమ్ముడుపోయినట్లు సమాచారం, ఇది సినిమాపై ఉన్న హైప్‌ను చూపిస్తోంది. తాజాగా నాని, డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్‌లో రూపొందే సినిమా టార్గెట్ కూడా సెట్టయినట్లు తెలుస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నవంబర్ 2025 నుంచి ప్రారంభం కానుందని సమాచారం. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ దసరా తర్వాత మొదలై, ఆ తరువాత షూటింగ్ దశకు సిద్ధం కానుంది. సుజీత్ ఝాఉ సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్న విషయం తెలిసిందే, ఈ సినిమాతో నానిని ఓ పవర్‌ఫుల్, మాస్ అవతార్‌లో చూపించనున్నాడని టాక్. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా మొదట ఆఎఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించాలని ప్లాన్ చేసినప్పటికీ, బడ్జెట్ సమస్యలతో ఆ ప్రాజెక్ట్ వాయిదా పడింది. అయితే, నాని ఈ కథను ఎంతగా ఇష్టపడ్డాడంటే, సుజిత్ తో ఎలాగైనా సినిమా చేయాలని నిర్ణయించుకున్నాడు. కొత్త నిర్మాణ సంస్థ సపోర్ట్‌తో ఈ సినిమా ఇప్పుడు సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026లో విడుదల కానున్న ఈ సినిమా, నాని అభిమానులకు మరో యాక్షన్ ట్రీట్‌గా నిలవనుంది. మొత్తంగా, నాని వరుస హిట్స్‌తో దూసుకెళ్తున్న ఈ సమయంలో, సుజీత్‌తో కొత్త సినిమా షూటింగ్ నవంబర్‌లో మొదలవుతుండటం అభిమానులకు సంతోషకరమైన వార్త. 'ది ప్యారడైజ్', సుజీత్ సినిమాతో నాని 2026లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రచ్చ చేస్తాడో చూడాలి.



# 'హనుమాన్' నిర్మాత... బిగ్ మల్టీస్టారర్ ప్లాన్

తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబోలో రూపొంది 2024 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'హనుమాన్' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. హనుమాన్ సినిమాతో నిర్మాత కె.నిరంజన్ రెడ్డి భారీ లాభాలు దక్కించుకున్నాడు. హనుమాన్ ఇచ్చిన జోష్‌తో వరుస ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు కూడా మొదలు పెట్టాడు. హనుమాన్ తర్వాత రెండు మూడు చిన్న సినిమాలను షురూ చేసిన నిర్మాత కె నిరంజన్ రెడ్డి త్వరలోనే ఒక భారీ మల్టీస్టారర్ సినిమాను పట్టాలెక్కించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. అభిరుచి గల నిర్మాతగా నిరంజన్ రెడ్డి పేరు దక్కించుకున్నాడు. ముందు ముందు కూడా వైవిధ్యభరిత కమర్షియల్ సినిమాలను నిర్మించాలని ఆయన భావిస్తున్నాడట. ఆ క్రమంలో భాగంగా ఎన్నో కథలు విన్న నిర్మాత నిరంజన్ రెడ్డి ఎట్టకేలకు ఒక భారీ మల్టీ స్టారర్ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని సమాచారం అందుతోంది. టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న విఐ ఆనంద్ దర్శకత్వంలో నిరంజన్ రెడ్డి సినిమాను నిర్మించేందుకు గాను రెడీ అవుతున్నాడు. వీరిద్దరి మధ్య ఇప్పటికే రెండు మూడు సార్లు చర్చలు జరిగాయని, కథ విషయంలో ఇద్దరి మధ్య ఒక ఒప్పందం కూడా జరిగిందనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు విఐ ఆనంద్ 2014లో హృదయం ఎక్కడున్నది సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ సినిమా అంతగా ఆడక పోయినా వెంటనే సందీప్ కిషన్‌తో టైగర్ సినిమాను చేసే అవకాశం దక్కించుకున్నాడు. భారీ అంచనాల నడుమ వచ్చిన టైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ తర్వాత ఎక్కడికి పోతావు చిన్నవాడ సినిమాను రూపొందించాడు. నిఖిల్ హీరోగా నటించిన ఆ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. సినిమా బాగుందే అంటూ చాలామంది సినిమా గురించి మాట్లాడారు. కథ, కాన్సెప్ట్ విభిన్నంగా ఉండటంతో పాటు థ్రిల్లర్ ఎలిమెంట్స్‌ను డీసెంట్‌గా డీల్ చేసిన విధానం బాగుందని అంతా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆనంద్ దర్శకత్వంలో ఒక్క క్షణం, డిస్కో రాజా, ఊరు పేరు భైరవ కోన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లు దక్కకున్నా దర్శకుడిగా ఆనంద్‌కి గుర్తింపు లభించింది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు యంగ్ హీరోలు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కనుక మల్టీస్టారర్ సినిమాను ఆనంద్ దర్శకత్వంలో నిర్మించేందుకు గాను నిర్మాత కె.నిరంజన్ రెడ్డి రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు హీరోలతో చర్చలు జరిగాయని, క్రేజ్ ఉన్న హీరోలను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. త్వరలోనే ఈ మల్టీస్టారర్‌కి సంబంధించి పూర్తి వివరాలను దర్శకుడు విఐ ఆనంద్, నిర్మాత కె.నిరంజన్ రెడ్డి లు అధికారికంగా వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.



# వార్ 2... బాబు బర్త్‌డేకి పెద్దగానే!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లో 'వార్ 2' సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెల్సిందే. ఆర్ఆర్ఆర్ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్‌డం దక్కించుకున్న ఎన్టీఆర్ ఆ మధ్య వచ్చిన దేవర సినిమాతోనూ హిందీ ప్రేక్షకులను మెప్పించాడు. తన డాన్స్, యాక్టింగ్‌తో నార్త్ ఇండియాలోనూ అభిమానులను ఏర్పర్చుకున్న ఎన్టీఆర్ ఇప్పుడు నేరుగా హిందీ సినిమాలో నటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. పైగా బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ 'వార్ 2' సినిమాలో నటిస్తున్న కారణంగా అంచనాలు మరింత పెరిగి పోయిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో వార్ 2 ఫస్ట్ లుక్ కోసం ఫ్యాన్స్ కళ్లల్లో వత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తున్నారు. వార్ 2 సినిమాను ఈ ఏడాది ఆగస్టులోనే విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు ఫస్ట్‌లుక్ విడుదల చేయక పోవడం పట్ల అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ వార్ 2 అప్‌డేట్ కోసం దాదాపు ఏడాది కాలంగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కనీసం ఎన్టీఆర్ లుక్ ఎలా ఉంటుంది అనేది కూడా లీక్ కాకుండా జాగ్రత్త పడ్డారు. అందుకే ఫస్ట్ లుక్ విషయమై చాలా ఆసక్తి ఉంది. ఎట్టకేలకు ఎన్టీఆర్ వార్ 2 లుక్ రివీల్‌కి ముహూర్తం ఖరారు అయింది. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా మే 20న వార్ 2 నుంచి స్పెషల్ సర్‌ప్రైజింగ్ వీడియోతో పాటు పోస్టర్ కూడా రాబోతుందని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా నుంచి కూడా అప్డేట్ రాబోతుంది. ప్రశాంత్ నీల్ మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయింది. కనుక పోస్టర్ విడుదల చేసే అవకాశం ఉంది. గ్లిమ్స్ వీడియోను షేర్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రశాంత్ నీల్ బర్త్‌డే కానుకగా ఏం ప్లాన్ చేస్తున్నాడు అనేది క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి ఎన్టీఆర్ బర్త్‌డేకి కచ్చితంగా వార్ 2 నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు, ప్రశాంత్ నీల్ సినిమా నుంచి సాలిడ్ అప్‌డేట్ కన్ఫర్మ్ అయింది. మొత్తానికి ఎన్టీఆర్ బర్త్‌డేకి భారీగానే సందడి ఉంటుందని అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# కింగ్ 100వ చిత్రంలో మిస్ ఇండియా?

కింగ్ అక్కినేని నాగార్జున తదుపరి లోకేష్ కనగరాజ్ – రజనీకాంత్ ల కూలీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా ఆగస్టులో గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. లోకేష్ తెరకెక్కించిన విక్రమ్ తరహాలో 'కూలీ' కూడా భారీ మ్యాజిక్ చేస్తుందని అందరూ ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఇదే సమయంలో నాగ్ తన 100వ సినిమాకి ఘనంగా ప్లాన్ చేస్తున్నారన్న సమాచారం ఉంది. అయితే ఇంతలోనే కింగ్ తో మిస్ ఇండియా వరల్డ్ 2023 విజేత నందిని గుప్తా ఒక ఫోటో క్లిక్ లో కనిపించడం రకరకాల ఊహాగానాలకు దారితీసింది. రాజస్థాన్‌లోని కోటకు చెందిన 21 ఏళ్ల నందిని గుప్తాకు తదుపరి వెండితెర ఆఫర్ క్యూలో ఉందని అందరూ ఊహాగానాలు సాగిస్తున్నారు. అది కూడా నాగార్జున లాంటి టాప్ హీరో సరసన ఈ బ్యూటీ అవకాశం అందుకుందని భావిస్తున్నారు. నాగ్ గతంలో సుస్మితాసేన్, ఐశ్వర్యారాయ్ లాంటి అందాల భామలకు తన సినిమాల్లో అవకాశాలు కల్పించారు. ఇప్పుడు మరో మిస్సుకి అవకాశం కల్పించడం ఖాయమైందని అంతా ఊహాగానాలు సాగిస్తున్నారు. అయితే మిస్ నందిని జాక్ పాట్ అందుకుందా లేదా? అన్నది ఇప్పుడే కన్ఫామ్ గా చెప్పలేం. దీనిపై ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. థియేటర్లకు కొత్త ఊపిరి? ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలలో గర్వంగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా భారతదేశానికి మిస్ వరల్డ్ కిరీటాన్ని తీసుకురావడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 2003లో జన్మించిన నందిని రాజస్థాన్‌లోని కోటాలో నిరాడంబరమైన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బ్యూటీ. అందమైన గ్రామీణ వాతావరణంలో పెరిగిన నందిని ఆవాలు, చిరుధాన్యాల పొలాలలో ఆడుకుంటూ గడిపింది. కోటలోని సెయింట్ పాల్స్ సీనియర్ సెకండరీ స్కూల్ నుండి ముంబైలోని లాలా లజపత్ రాయ్ కాలేజీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ వరకు విద్యా ప్రయాణం సాగింది. పదేళ్ల వయసుకే మిస్ ఇండియా కావాలనే పంతంతో నందిని ఉండేది.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**